# కొబ్బరిలో అంతర్‌పంటగా కోకోను సాగుచేయాలి



ప్రభుత్వభూములను పరిశీలిస్తున్న రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌బృందం

**కడియం, కేఎన్‌ఎన్ :** కొబ్బరిలో అంతర్‌పంటగా కోకోను సాగుచేసి అధిక లాభాలు పొందాలని సెంట్రల్ ప్లానిటేషన్ క్రాఫ్ట్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ దొడ్డప్ప తెలిపారు. గురువారం ఆయన కోకోనట్ బోర్డు డైరెక్టర్‌లతో కలిసి ఇటీవల కడియం మండలం మాధవరాయుడుపాలెంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న మిగులుభూములను పరిశీలించారు. అలాగే వేమగిరి కెనాల్‌లోని పోరంబోకు భూములను ఈ బృందం సందర్శించారు. ఈసందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పిలిపియన్స్ ఇండోనేషియా తర్వాత కొబ్బరి ఉత్పత్తిలో మన దేశం ముందంజలో ఉందన్నారు. కానీ ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో హెక్టారుకు 10,150 కాయలను ఉత్పత్తి చేస్తున్నామన్నారు. అమరావతి సమీపంలో త్వరలో కోకోనట్ బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ప్లాంట్ రీసెర్చ్ సెంటర్‌కు అనువైన స్థలాల సేకరణలో భాగంగా ఈ భూములను పరిశీలించడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయనవెంట కోకోనట్ బోర్డు డైరెక్టర్‌లు శివకుమార్, రవీంద్ర, తహశీల్దార్ పి.రామోజీ, ఉద్యానశాఖ అధికారి మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Fri, 10 June 2016
epaper.prabhanews.com/c/10924130